యోగాతో ఒత్తిడిని జయించొచ్చు


యోగా దినోత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

రామగిరి(నల్లగొండ): నిత్యం యోగా సాధనతో ఒత్తిడిని జయించొచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్లగొండలోని రామగిరిలో ఉన్న ఎంవీఆర్ పాఠశాలలో ఆయుష్ శాఖ, జిల్లా యువజన క్రీడ శాఖ, పతంజలి యోగ సమితి, సిద్ధి సమాధి యోగ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవంలో ఆమె మాట్లాడారు. జిల్లా యంత్రాంగం తరఫున అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం యోగా గురువులను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్డీఓ అశోక్ రెడ్డి, ఇంచార్జ్ సీఈఓ శ్రీనివాస రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, సీనియర్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుహాసిని, డాక్టర్ మసూద్ హసన్, డాక్టర్ రుచిత, పాఠశాల కరస్పాండెంట్ కొలనుపాక గీతారవికుమార్, యోగా గురువులు కరుణాకర్, శ్యామ్ సుందర్, సైదులు, వెంకట్, వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, డీపీఎం కళ్యాణ్ పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

నల్లగొండ: యోగాతో మానసిక ప్రశాంతతతోపాటు శారీరక ఆరోగ్యం చేకూరుతుందని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన యోగా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. పోలీసు ఉద్యోగంలో యోగా చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు ఆర్ఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో జీవన ప్రమాణాలు పెంపొందించుకోవచ్చు

నల్లగొండ టూటౌన్: నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ జీవన ప్రమాణాలను పెంపొందించుకోవచ్చని మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. శనివారం నల్లగొండలోని ఎంజీ యూనివర్సిటీలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో యోగా గురూజీ నాగేశ్వర్‌రావు ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, డెవలప్‌మెంట్ డైరెక్టర్ ఆకుల రవి, స్పోర్ట్స్ సెక్రటరీ డాక్టర్ హరీష్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటరమణారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఉపేందర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.


ఎంజీయూలో ఆసనాలు వేస్తున్న వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, సిబ్బంది, విద్యార్థులు

ఏకాగ్రత సాధించే ఏకైక సాధనం


యోగా చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, అమిత్ కుమార్

నకిరేకల్: ఏకాగ్రత సాధించే ఏకైక సాధనం యోగా అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నకిరేకల్‌లోని మినీ స్టేడియంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, అమిత్‌కుమార్‌లతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యకరమైన జీవన శైలికి యోగా అమూల్య సాధనమన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ యానాల అశోక్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జమురుద్దీన్, సీఐ రాజశేఖర్ పాల్గొన్నారు.


నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో ఆసనాలు వేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు


రామగిరి: ఎన్జీ కాలేజీలో యోగా చేస్తున్న వాకర్స్


నల్లగొండలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆసనాలు వేస్తున్న ఎస్పీ శరత్‌చంద్రపవార్, పోలీస్ సిబ్బంది


కనగల్: అక్కనపల్లి వెంకటేశ్వర మెమోరియల్ మోడల్ స్కూల్లో..


నల్లగొండ టౌన్: మెడికల్ కాలేజీ ఆవరణలో ఆసనాలు వేస్తున్న మెడికల్ సిబ్బంది, వైద్య కళాశాల విద్యార్థులు


రామగిరి: ఆర్య సమాజ్‌లో..


చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌లో..


నకిరేకల్: ఉద్దీపన వీవీఎం పాఠశాలలో..


కేతేపల్లి: పీహెచ్‌సీలో..


కట్టంగూర్ పీహెచ్‌సీలో యోగా చేస్తున్న ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, వైద్య సిబ్బంది

క్లుప్తంగా

బడి బయట పిల్లలు పాఠశాలల్లో చేరిక

రామగిరి(నల్లగొండ): మండలంలోని పిట్టంపల్లి రోడ్డు సమీపంలో బడి బయట పిల్లలను గుర్తించిన ఎంఈఓ అరుంధతి శనివారం వారిని పాఠశాలల్లో చేర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన వలస కూలీల కుటుంబాల పిల్లలు చదువుకు దూరంగా ఉన్నారు. వారి తల్లిదండ్రులను ఒప్పించి సుమారు 30 మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించారు.

సమ్మె నోటీసు అందజేత

నల్లగొండ టూటౌన్: కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ కు సమ్మె నోటీసు అందజేశారు. వారిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, పేర్ల సంజీవ, జీడిమెట్ల నరసింహ, పందుల లింగయ్య, కత్తుల పద్మ, వెంకటేశం, రామకృష్ణ, నాగరాజు ఉన్నారు.

ఫుడ్ ఫెస్టివల్ పరిశీలన

నల్లగొండ టూటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యాచరణ లో భాగంగా నల్లగొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రపతి రోడ్డులోని వీధి వ్యాపారుల సముదాయంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసి వివిధ రకాల వంటకాలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలించారు. ఆయన వెంట మెప్మా డీఎంసీ శివాజీ, టీఎంసీ శ్రీనివాస్, సీఓలు ఉన్నారు.

యువతకు ఎన్ఎస్‌యూఐ రాజకీయ పునాది

నల్లగొండ: యువతకు ఎన్ఎస్‌యూఐ రాజకీయ పునాది అని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి అన్నారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్ఎస్‌యూఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో కొత్త కమిటీలు వేస్తామని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే వారికి అవకాశం కల్పిస్తామన్నారు. సమావేశంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ఇన్‌చార్జిలు ప్రతీక్ సింగ్, ఫహాద్, నేషనల్ లీగల్ సెల్ కన్వీనర్ అక్బర్, అల్లి అంజన్ కుమార్ యాదవ్, బైరు ప్రసాద్, తన్నీరు శ్రవణ్, వెంకటస్వామి, సర్దార్ నాయక్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులు లేక గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

నార్కట్‌పల్లి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పద్దెనిమిది నెలల అవుతున్నా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం లేదని, సర్పంచ్‌లు లేక గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాచం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బీజేపీ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డితో కలసి ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్, లింగాల వీరయ్య తదితరులున్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

నార్కట్‌పల్లి : మండలంలోని మాధవ ఎడవల్లి గ్రామానికి చెందిన పాశం గోపాల్‌రెడ్డి హేమలత గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం స్కూల్ బ్యాగులు, షూ, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కూకుట్ల నర్సింహ, మాజీ సర్పంచ్ సామ నరేందర్‌రెడ్డి, సోమ యుగేందర్‌రెడ్డి, కొప్పు నాగరాజు, కందగట్ల ప్రభాకర్ రెడ్డి, ఎడమ సత్తయ్య, ఎడమ మల్లేష్, అలుగుబెల్లి రాజశేఖర్‌రెడ్డి, ఎడమ మంగ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపని వెంకన్న, జాల అరుణ తదితరులున్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారం అందజేత

చిట్యాల: చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతిలో గణితంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శనివారం పట్టణానికి చెందిన తెలుగు లెక్చరర్ దాసరి శ్రీరాములు-పద్మావతి నగదు పురస్కారాలు అందజేశారు. ఎండి.పాతిమా, డి.యశ్వంత్, నవ్య, బి.నాగేశ్వరీలకు నగదు పురస్కారాలు అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాసులు, పద్మజ, కోణం శ్రీనివాస్, ఇందిరా, కవిత, సైదులు, ప్రసన్న, శైలజ, మంజులత, శంకరయ్య, సాధిక్, జానకి, సౌమ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్ : ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ధర్మ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈమేరకు శనివారం ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శశికళను ఆమె కార్యాలయంలో కలిశారు. భారత రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఇన్‌చార్జి సుభాష్, జిల్లా కన్వీనర్ పెరిక సురేష్, ధర్మసమాజ్‌పార్టీ నాయకులు సాయి, మహేష్, చిన్ని, కిరణ్, యశ్వంత్, సమీర్ పాల్గొన్నారు.

కేఎల్‌రెడ్డి నేటితరం జర్నలిజానికి ఆదర్శం

● కేంద్ర సమాచార మాజీ కమిషనర్, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్


మాట్లాడుతున్న కేంద్ర సమాచార మాజీ కమిషనర్ శ్రీధర్

నల్లగొండ టూటౌన్ : నేటితరం జర్నలిజానికి కే.లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ఆదర్శప్రాయుడని కేంద్ర సమాచార మాజీ కమిషనర్, ప్రముఖ జర్నలిస్ట్, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ అన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో శనివారం కేఎల్ రెడ్డి స్మారకార్థం 'నేటి మీడియా' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపై నిరంతర అధ్యయనం అవసరమని.. ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు రాజ్యాంగ విలువల రక్షణకు వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడుకునే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంజీయూ వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అలువాల రవి, డెవలప్‌మెంట్ డైరెక్టర్ ఆవుల రవి, సోషల్ డీన్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి, కేఎల్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రొఫెసర్ ఇంద్రసేనారెడ్డి, పూర్వ రిజిస్ట్రార్ కె.నరేందర్‌రెడ్డి, లింగారెడ్డి, జలంధర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

నాంపల్లి: నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాంపల్లి చంద్రమౌళి, నాంపల్లి జగదీష్, నరేష్, అంజి, సురేష్, సాయి, శివ, రమేష్, యాదయ్య తదితరులున్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల సర్వే

నల్లగొండ టౌన్: సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం చర్లపల్లి, మర్రిగూడెం, పానగల్లు, పద్మా నగర్, రామగిరి, బోయవాడ, గంధంవారిగూడెంలోని ప్రభుత్వ పాఠశాలల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో సరైన ఆటస్థలం, వంటగది సౌకర్యాలు లేవన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, అవుట రవీందర్, గౌరీదేవి, మధుసూదన్, షేక్ జానీ పాల్గొన్నారు.

విద్యాశాఖ కమిషనర్‌కు మ్యాథ్స్ ఫర్ ఆల్ పుస్తకం అందజేత

నల్లగొండ: దేవరకొండ మోడల్ స్కూల్‌లో మ్యాథ్స్ టీచర్‌గా పని చేస్తున్న చెరుకు నాగరాజు తాను రాసిన మ్యాథ్స్ పర్ ఆల్ పుస్తకాన్ని శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్, మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు శ్రీనివాసచారిలకు శనివారం ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, గుండు లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తరాల జగదీష్ పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: పేదరిక నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శనివారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నరిగె నర్సింహ, ఎంఈఓ సైదులు, గృహనిర్మాణశాఖ అధికారులు, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, కార్యదర్శి గూని వెంకటయ్య పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే


మంత్రికి మొక్క అందజేస్తున్న సామేల్

ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా శనివారం బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం హైదరాబాద్‌లోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్క బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి


జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పన్నాల రాఘవరెడ్డి, చౌగోని శ్రీనివాస్‌గౌడ్, గాదగోని కొండయ్య, దాసరి మల్లిఖార్జున్‌రెడ్డి, కొండ వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం నల్లగొండ పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్‌యాదవ్, వెంకటేశ్వర్లు, బక్క పిచ్చయ్య, సింగం రామ్మోహన్, మందడి సైదిరెడ్డి, కరీంపాషా పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా నల్లగొండలోని ఆయన విగ్రహానికి శనివారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకుడు గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంత్రి లక్ష్మణ్‌ను కలిసిన గాయకుడు నర్సిరెడ్డి


మంత్రి లక్ష్మణ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నర్సిరెడ్డి, చిత్రంలో అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి

నల్లగొండ : జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను గాయకుడు నర్సిరెడ్డి(నల్లగొండ గద్దర్) శనివారం హైదరాబాద్‌లో కలిశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా లక్ష్మణ్‌కు నర్సిరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బనకచర్ల ప్రాజెక్టును నిలిపివేయాలి

నల్లగొండ టౌన్: బనకచర్ల ప్రాజెక్టును నిలిపివేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలో నిర్వహించిన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. వరద జలాలపై తెలంగాణ హక్కు వాటా తేల్చకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకపక్షంగా ప్రాజెక్టును ఎలా నిర్మిస్తుందని ప్రశ్నించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి చంద్రబాబు ప్రభుత్వం అండదండలు ఉండటంతో ఈ ప్రాజెక్టుకు అనుమతులతో పాటు ఆర్థిక సహకారం అందించే విధంగా చంద్రబాబు పావులు కదుపుతూ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. జూలై 15న దేవరకొండలో జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, పల్లా దేవేందర్ రెడ్డి, లొడంగి శ్రవణ్ కుమార్, పబ్బు వీరస్వామి, అంజాచారి, బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై విద్యార్థినులకు అవగాహన

మునుగోడు : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ లావణ్య కుమారి హాజరై బాలికలపై లైంగిక వేధింపులు, లింగ వివక్ష, పరిశుభ్రత తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు నర్మద, మాధురి, ప్రిన్సిపాల్ పుష్పలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివేష, హెల్త్ సూపర్‌వైజర్ నిర్మల మేరీ, రాము, తేజస్విని, ఏఎన్ఎం సుష్మ పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికల సాధికారతపై అవగాహన కల్పించారు. విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ అస్త్ర అంజుమ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సునీత, భవాని, ప్రిన్సిపాల్ వసంత, సిబ్బంది నాగలక్ష్మి, వెంకటరమణ, విజయలక్ష్మి, విజయకుమారి, సత్యవతి, నిర్మల పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల పరిరక్షణ, కిశోర బాలికలు తీసుకోవాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, బాలల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, పర్సనల్, హైజెనిక్ న్యూట్రిషన్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చినమునయ్య, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముమ్మడి యశోద, బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ రాము, సబిత పాల్గొన్నారు.

కేతేపల్లి: బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని మండల వైద్యాధికారిణి అర్చన కోరారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం కేతేపల్లి మండలంలోని చెర్కుపల్లిలో గల కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలు చేయటం వల్ల పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో అశ్విత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఝాన్సీ, పాఠశాల ఎస్ఓ వసంత, ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ కళావతి, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని చిన్ననారాయణపురంలోని బాలికల ఎస్సీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, న్యూట్రిషన్ ఆహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సరిత, అంజమ్మ, ప్రిన్సిపాల్ శమంతకమణి, డాక్టర్ లావణ్య, వెంకటమ్మ, సీతాదేవి, నిర్మలాదేవి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సామరస్యంతోనే సమస్యలు పరిష్కారం

మర్రిగూడ: గ్రామాల్లో తలెత్తుతున్న చిన్నచిన్న తప్పిదాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు సామరస్యంగా మాట్లాడుకుంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని డీఎల్‌పీఓ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మర్రిగూడ మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన మేనంపల్లి నర్సమ్మ తన కుమారుడు తనకు తెలియకుండా ఇంటిని అమ్మివేశాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామంలో విచారణ చేపట్టారు. సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ఎంపీఓ బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెడు అలవాట్ల బారిన పడొద్దు

నల్లగొండ: విద్యార్థులు చెడు అలవాట్ల బారిన పడొద్దని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని యాంటి డ్రగ్స్ డీఎస్పీ భిక్షపతిరావు అన్నారు. శనివారం నల్లగొండలోని దేవరకొండ రోడ్డులో గల ప్రభుత్వ బాలల ఉన్నత పాఠశాలలో గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ యూసఫ్ ఉద్దీన్, అజ్మత్, కృష్ణ, గాంధీ పాల్గొన్నారు.